జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 7 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

మోటకొండూరులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

# 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి





## ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మార్చి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజా ప్రతినిధులు, అధికారులందరి సమన్వయం, సహకారంతో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లైన్ వాడ పట్టణ ప్రాథమిక ...మిగతా 2లో

2 లో..



## ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతి వృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు ఉన్నాయని, అందువల్ల లబ్ధిదారులు కష్టపడి వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు



వార్త 10లో

7 లో..




## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కోర్సులను నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ లైజెన్ ఆఫీసర్ డాక్టర్ బి ధర్మ నాయక్ తెలిపారు.

# మోటకొండూరులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



### నూతన పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

### ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటా

**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పెట్రోల్ బంకును శుక్రవారం ప్రారంభించారు. బంకు యజమాని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. బుడగ జంగాల కాలనీలో జంగాలకు సంబంధించిన కార్యాలయాన్ని ప్రారంభించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రతతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నిషిత, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ, ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ చిరంజీవి, నాయకులు వంగాల మల్లేష్, జూకంటి మధు, తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

### ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. పేదవారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు, తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆప్తమాలజీ, ఆర్థో, డెంటల్, ఇతర కౌంటర్ల తోపాటు, రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను విని తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి డాక్టర్లను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, లైన్ వాడ యూపీహెచ్ సి డాక్టర్ ఇఫ్టేయార్, లైన్ వాడ కార్పొరేటర్ మహమ్మద్ ఖాజా సమయుద్దిన్ నదీమ్, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### 3 రోజులపాటు నిర్వహించనున్న ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల వాణిజ్య ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభం





నల్గొండ మార్చి 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల కళల ప్రోత్సాహానికి మంచి అవకాశాలు ఉన్నాయని, అందువల్ల లబ్ధిదారులు కష్టపడి వ్యాపారాలను వృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో సూక్ష్మ, మధ్య, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంస్థ ఆధ్వర్యంలో 3 రోజులపాటు నిర్వహించనున్న ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల వాణిజ్య ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. లబ్ధిదారులు ఏర్పాటు చేసిన వివిధ చేతి వృత్తులను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో చేతివృత్తుల కళాకృతుల ప్రోత్సాహంగా వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశం ఉందని అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం ద్వారా మొదటి విడుతన లక్ష రూపాయల రుణం మంజూరు చేయడం జరుగుతుందని, 18 నెలల్లో తీసుకున్న రుణం తిరిగి చెల్లిస్తే రెండవ విడత రెండు లక్షల రూపాయలను మంజూరు జరుగుతుందని చెప్పారు. ఎంఎస్ ఎం ఈ ద్వారా తక్కువ వడ్డీకి రుణం అందుబాటులో ఉండడం వల్ల చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఇది మంచిగా ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో సుమారు 3580 మంది లబ్ధిదారులు ఎంఎస్ ఎం ఈ కింద దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ శిక్షణ నిర్వహించడం జరుగుతున్నదని, శిక్షణ పూర్తయిన తర్వాత వ్యాపార మెలకువలను అందిపుచ్చుకొని రుణంతోపాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దీని ద్వారా మరింత లబ్ధి పొందవచ్చు అని అన్నారు. పి ఎం విశ్వకర్మ 3 రోజుల వాణిజ్య ప్రదర్శన ద్వారా మార్కెట్ సదుపాయాలు, డిజిటల్ మార్కెట్ సౌకర్యం వంటి వాటిపై అవగాహన కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా పొందిన ఋణంతో కష్టపడితే మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎంఎస్ ఎం ఈ ద్వారా అమలు చేసే పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎంఎస్ ఎం ఈ ద్వారా రుణం పొంది వారు నిర్వహించుకుంటున్న వ్యాపారాలపై వివరించారు. ఎం ఎస్ ఎం ఈ సహాయ సంచాలకులు నవీన్ మాట్లాడారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ఎల్డిఎం శ్రామిక్, మెప్మా పీడీ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి సంజీవ, పోస్టల్ సూపరింటెండెంట్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఒక్కరోజు... లక్కీఛాన్స్..!

## ఈనెల 8న, పట్టణ ప్రజలకు ఉచితంగా జనన,మరణ సర్టిఫికెట్లు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ మహిళా దినోత్సవ చిరు కానుక

**మిర్యాలగూడ,మార్చి 06,( ప్రజాజ్యోతి ):**

జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు చిరు కానుక ప్రకటించాడు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఈనెల 8న పట్టణ ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ



పత్రాలను మున్సిపాలిటీ నుండి ఉచితంగా అందజేయ నున్నట్లు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జనన,మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలను స్థానికంగా ఆయా వార్డుల్లో కొత్తగా ఎన్నికైన వార్డ్ కౌన్సిలర్లు గుర్తించి ఈనెల 8న, దరఖాస్తు చేయించాలని కోరారు. ప్రభుత్వానికి చెల్లించే రుసుమును తమ బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా చెల్లిస్తామనివెల్లడించారు. ఉచితంగా జనన,మరణ ధ్రువీకరణ పత్రాలను పట్టణ ప్రజలు పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్పెషల్ అధికారి, ఆర్ అండ్ బి ఈ ఈ రాజేందర్, టీఎంసీ బక్కయ్య, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి.. ఏడీఏ ప్రశాంతి

**మునగాల, మార్చి 6 (ప్రజా జ్యోతి):**

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) పథకం ఆధ్వర్యంలో శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నానో ఎరువుల వాడకం, ఉపయోగాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి మాట్లాడుతూ నానో డీఏపీ అన్ని పంటలకు నత్రజని, భాస్వరాన్ని సమర్థవంతంగా అందిస్తుందని తెలిపారు. నానో యూరియా



వాడడం వల్ల పంటల్లో నత్రజని లోపాలు తగ్గి పత్రహరితం పెరిగి, కిరణజన్య సంయోగ క్రియ మెరుగుపడి పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని చెప్పారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల 90 శాతం కంటే ఎక్కువ పోషక వినియోగ సామర్థ్యం లభిస్తుందని, సాధారణ యూరియా, డీఏపీ బస్తాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే నేల, గాలి, నీటి కాలుష్యం తగ్గి పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వచ్చే సీజన్‌లో సాంప్రదాయ ఎరువులతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని కూడా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఆదర్శ్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరా, ఇఫ్కో కంపెనీ మేనేజర్ వెంకటేష్, కోరమండల్ కంపెనీ ప్రతినిధులు, మోతే ఏవో అరుణ, నడిగూడెం ఏవో మాల్సూర్, చిలుకూరు ఏవో శ్రీధర్, సాంకేతిక వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# స్వయంభు రేపాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

## మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభం

## రేపాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బొల్లం మల్లన్న

**మునగాల, మార్చి 6 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న పావన జాతర మహోత్సవాలు గత పది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల చివరి దినమైన శుక్రవారం వసంతోత్సవ మహోత్సవం (గాందోలి) సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసింది. భక్తి పరవశ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వామివారి సన్నిధికి విచ్చేసి భక్తి భావంతో దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి పాదసేవను ఆచరించి దివ్య అనుగ్రహం పొందారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లయ్య యాదవ్‌కు గజమాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. అభిమానులు, యువకులు "మల్లన్న... మల్లన్న..." అంటూ నినాదాలు చేస్తూ జాతర సంబరాల్లో పాల్గొన్నారు. తదనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పుణ్యప్రదమైన మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి ప్రసాదంగా భావించి భక్తజనులకు భక్తి భావంతో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహిమ అపారమైందని పేర్కొన్నారు. ఈ దివ్య క్షేత్రాన్ని దర్శించిన





ప్రతి భక్తుడిపై స్వామివారి అనుగ్రహం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. భక్తులందరికీ శాంతి, సౌభాగ్యం, క్షేమం కలగాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని కుటుంబాల సౌఖ్యం, సమృద్ధి, ఐశ్వర్యం కోసం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో "జై లక్ష్మీనరసింహ స్వామి" అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పల్లి ఆదిరెడ్డి, సారిక పెద్ద రామయ్య, గుండు దేవదాసు, గండు హనుమంతు, పోనుగోటి రంగా, మొగిలిచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం-పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**కోదాడ టౌన్,మార్చి 06 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు



ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌక్ వద్ద కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్యమంత్రి




సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పట్టణ పారిశుధ్యం మరియు పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టపడి చదివితే విజయం మీ సొంతం

## పదో తరగతి విద్యార్థులకు ఎస్పై క్రాంతి కుమార్ దిశానిర్దేశం

**తుంగతుర్తి, మార్చి 6,(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, కష్టపడి చదివితే విజయం మీ సొంతం అవుతుందని తుంగతుర్తి ఎస్పై క్రాంతి కుమార్ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షల సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కోసం జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు లక్ష్యాలు సాధించడం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ.... పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని అన్నారు. క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఒత్తిడికి గురవకుండా మనసుపెట్టి




చదవాలని అన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ చదువుపై దృష్టి పెట్టేలా చేయాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా రేపాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో వసంతోత్సవం



**మునగాల మార్చి 6 ప్రజా జ్యోతి**

మునగాల మండలం రేపాల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా శుక్రవారం ఆలయ ఆవరణలో స్వామివారు, అమ్మవార్ల వసంతోత్సవం (గాందోలి) కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి గందోలి కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని కనుల పండుగగా తిలకించారు. ఆలయ ప్రాంగణం అంతా "జై లక్ష్మీ నరసింహ స్వామి" నినాదాలతో మార్మోగింది. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు భక్తి పరవశ వాతావరణంలో ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాముడి పున్నమి రోజున, హోలీ కి ముందు రోజు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం గాందోలి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇది ప్రతి సంవత్సరం ఆచారంగా జరుపుకునే పండుగ అని ఆయన అన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎలికట్టి భరత్



**వేములపల్లి మార్చి 6(ప్రజా జ్యోతి) :**

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకా సీసీ రోడ్లు లేని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామ ప్రజలకు రాకపోకలు సులభంగా ఉండేలా మరియు వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణంతో గ్రామ అభివృద్ధికి పునాది పడుతుందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ లక్ష్యమని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ స్వాతి--నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సతీష్, పల్లా శేఖర్, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలేరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత**

**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు అందించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల సాధికారిక కోసం ప్రభుత్వం మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. మహిళల కృషిని ప్రశంసిస్తూ వారి అభివృద్ధికి



తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కౌన్సిలర్లు మరియమ్మ, సరిత, నీరజ, అనిత ,దీప, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పేదలకు మేరాజ్ గ్రూప్ వారి 'రంజాన్' తోఫా

**మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతి యాజ్ అహ్మద్ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండో రోజు పంపిణీ**

**భువనగిరి, మార్చి 6**

(ప్రజాజ్యోతి )అత్యంత భక్తి శ్రద్ధలతో 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తున్న,భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రంజాన్ తోఫా అందజేశారు.ఈ మేరకు గురువారం ,జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర మసీదు,వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారు పంపిన నిత్యవసర సరుకులను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు,ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు.అదేవిధంగా మిగిలిన సరుకులను రెండో రోజు శుక్రవారం ఇంతియాజ్ , ఇస్తియాక్ అహ్మద్ లు నిరుపేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానికంగా ఉంటున్న పేదల సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు.ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తాము పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపడుతామని పేర్కొన్నారు. తాము ప్రతి ఏటా స్వచ్ఛందంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టు పట్టణ ప్రజలకు అండదండలుగా నిలుస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద, ముస్లిం మైనారిటీ లకు రూ. 3 లక్షల విలువ చేసే నిత్యవసర సరుకుల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి 2500 రూ. విలువ గల నిత్యావసర సరుకులతోపాటు కొంతమంది నిరుపేద కుటుంబాలకు నగదును కూడా అందించడం జరిగిందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదల నుగుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి ప్రతి ఏటా నిత్యవసర సరుకుల పంపిణీకి స్వచ్ఛందంగా సహకరిస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారికి ఇంతియాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మాకు మేరాజ్ గ్రూప్ వారు సరుకులు అందిస్తున్నారని, వాటితో మేము మా పిల్లలు హాయిగా రంజాన్ పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు. మేరాజ్ గ్రూప్ వ్యవస్థాపకులు నదీమ్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం యూత్ నాయకులు మోసిన్ అఖిల్,వసీమ్,సైఫ్,బాబా జాహెద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి కలెక్టర్గా జోత్స్నా , ఎమ్మెల్యేగా హర్షవర్ధన్, డిఇఓగా ప్రదీప్, ఎంఈఓ గా జగదీష్, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరమేశ్వర్ ,అనురాధ, ఏ ఏ పీసీ చైర్మన్ భార్గవి, వివో ఏ అధ్యక్షులు దామసమ్మ, అంగన్వాడి టీచర్లు లలిత ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ఉత్తమ వి ఓ ఏ అవార్డు పొందిన దామసమ్మకి సన్మానం



**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల స్థాయిలో ఉత్తమ వివో ఏ గా అవార్డు పొందిన అమ్మనబోలు గ్రామానికి చెందిన దామసమ్మని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమయ్య శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలలో ఆమె చేస్తున్న కృషి ప్రశంసియమని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ సంక్షేమ కోసం వారు ఇలాగే మరింత సేవలు అందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ భార్గవి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్విచ్చింగ్ సెంటర్ ప్రారంభం

**ఆరుట్ల కమలాదేవి ఫౌండేషన్ చైర్మన్ సుశీలదేవి**

ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షార్బనాపురం గ్రామంలో ఆరుట్ల కమలాదేవి ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి, గ్రామ సర్పంచ్ మొగులగాని నరసయ్య శుక్రవారం స్విచ్చింగ్ సెంటర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుట్టు మిషన్లు గ్రామంలో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక మహిళ మిషిని నేర్చుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌనిక, వివో ఏ కీర్తన, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కౌసల్య, వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట మార్చి 6 ( ప్రజా జ్యోతి )**

రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన ఆవుల భగవంతు గారి కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టివివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, వార్డు మెంబర్ చిన్నపాక రమేష్, ఆవుల లక్ష్మీనారాయణ, సల్ల శ్రీనివాస్, ఆవుల సత్తయ్య ,తదితరులు పాల్గొనడం జరిగింది



# పట్టణాల ప్రగతి కోసమే.. ప్రగతి ప్రణాళిక..

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,మార్చి6(ప్రజా జ్యోతి)**



పట్టణాల ప్రగతి కోసమే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మొదటి వార్డు ఎడమ కాలువ ప్రాంతంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం కోసమే ప్రజాపాలన.- ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని మున్సిపాలిటీలోని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆయా వార్డుల కౌన్సిలర్లు అధికారులు బాధ్యతగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,దేపావత్ ప్రసాద్ బాబు,కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు మజహర్ మొహినుద్దీన్,ఎడవల్లి రంజిత్,పిల్లి ఆంజనేయులు, శకడమంచి శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రమణయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆపద్బాంధవుడు ఎడ్ల మహేందర్ రెడ్డి

## వెల్లంకి సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధా శ్రీనివాస్

**రామన్నపేట మార్చి 6 (ప్రజా జ్యోతి)**

పేదల పాలిట ఆపద్బాంధవుడు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మన గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అని వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు ఎడ్ల మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామానికి బహుమతిగా గ్రామపంచాయతీ వద్ద 65 వేల రూపాయల తన సొంత నిధులతో నీటి శుద్ధి యంత్రం మరియు శీతలీకరణ యంత్రాన్ని (వాటర్ ఫిల్టర్డవాటర్ కూలర్) సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి మరింత సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఇస్తూ అండగా ఉంటానని సేవ చేయడానికి పదవులు అవసరం లేదని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఈడెం రాధ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి గారినీ ఆదర్శంగా వారి సలహా సూచనలు తీసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్ వార్డు సభ్యులు నరేష్,శాంతి, లింగయ్య, మల్లమ్మ, జగన్, భాగ్యలక్ష్మి, ఉమా, మరియు బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, యువ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్ , తలారి నరసింహ, పాశం సతీష్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహేందర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



# వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి: సీఐ నరసింహారావు.

**నూతనకల్.. మార్చి06 (ప్రజా జ్యోతి):**




విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూ నిరంతర సాధన చేస్తే లక్ష్యాలను ఆదుపుచ్చుకోవచ్చని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఈరోజు నూతనకల్ మండల పరిధి మేరీస్ హై స్కూల్ స్థానిక ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బందితో కలిసి ఎస్సై సిబ్బందితో కలిసి సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం ధైర్యం కల్పించారు. లక్ష్యం కోసం నిరంతర సాధన చేయాలని శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మంచి ఫలితాలు సాధించాలని. నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుతారని క్రింది స్థాయిలోనే కష్టపడటం అలవాటైతే పై తర్వతులకు పోతే సులభతరం అవుతుందని గుర్తు చేశారు.

# ఎం హెచ్ టెక్స్టైల్స్ ఇఫ్తార్ విందు



**రామన్నపేట మార్చి 6( ప్రజా జ్యోతి)**

హైదరాబాదులో పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసిన ఎం హెచ్ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ మొహమ్మద్ జావిద్, మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతోనే ఐదు పూటలు నమాజ్ చేస్తూ పేద ప్రజలకు సహకార అందజేయాలని అన్నారు ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మాన్ భాయ్, లవణం ఉపేందర్ ,సయ్యద్ ఇస్మాయిల్, మహమ్మద్, నవాజ్, రఫీ రైమాన్, షేక్ జమీల్, మొహమ్మద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు పార్టీలకతీతంగా కృషి చేయాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, మార్చి 06,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాలలో చేపట్టబోయే 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. ముందుగా మార్చి 6 నుండి 15వ తారీకు వరకు పట్టణంలోని అన్ని వార్డులలో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను వివరించారు. పట్టణంలోని పరిసరాల పరిశుభ్రత కు సంబంధించిన మున్సిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలను మనసా వాచా కర్మణా తమ యొక్క సహకారం అందిస్తామంటూ నూతనంగా ఎన్నికైన అవార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్థానికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డులను పార్టీలకతీతంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. హాయ్ అవార్డులలో ప్రధానంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థల సమస్యలతో పాటు, ప్రస్తుత వేసవికాలం సమీపిస్తున్నందున ప్రధానంగా తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం వార్డుల్లో తిరుగుతూ సమస్యల గుర్తించాలన్నారు. అధికారుల సహకారంతో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలు తీర్చేందుకు ప్రయత్నించాలన్నారు. మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది,రాష్ట్రానికి దిక్సూచిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వం చేయలేని పనులను రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ చేసి చూపించిందన్నారు. ప్రజలకు ఇప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేసిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తీర్చేందుకు ప్రయత్నించాలన్నారు. కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల కార్యాచరణను వివరించారు. ప్రజా ప్రతినిధులు ఆయా వార్డుల్లో సమస్యలు తొలగించేందుకు స్వయంగా పాల్గొనాలన్నారు. మార్చి 9 వ తారీఖున



2కె రన్ నిర్వహిస్తామన్నారు. మార్చి 12వ తారీఖున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు,చైర్ పర్సన్ లకు శిక్షణ తరగతి నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయంతో పని చేయాలని కోరారు. చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మాట్లాడుతూ నా ఇల్లు - నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పట్టణ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, టీఎంసీ బక్కయ్య, మున్సిపల్ అధికారులు,సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తా

**10 సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలు తీరుస్తా**

**ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్**

**ఆలేరు మార్చి 6 ప్రజా జ్యోతి**

ఆలేరు మున్సిపాలి అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానని ఆలేరు చైర్పర్సన్ బాలమణి భాస్కర్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 12 వార్డులలో గత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో చెత్త బండి లు పెట్టినమన్నారు. తడి పొడి చెత్త ను అందులో వేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అదేవిధంగా ఎక్కడైనా నాళాలు మూసి ఉంటే జెసిబి సహాయంతో వాటిని తీయడానికి రెండు జెసిబి లు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు మౌనిక హరీష్, యాట శివ, మరియమ్మ మార్కు, కళ్యాణి మధు, పాసికంటి సంపత్, బోట్ల సంపత్, పస్తాం



ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

## లైజేన్ ఆఫీసర్ డాక్టర్ బి ధర్మ నాయక్

## విద్యార్థులు స్టడీ సెంటర్ ను సంప్రదించాలి

**నల్లగొండ మార్చి 6 (ప్రజా జ్యోతి )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కోర్సులను నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ లైజేన్ ఆఫీసర్ డాక్టర్ బి ధర్మ నాయక్ తెలిపారు. శుక్రవారం నలగొండ రీజనల్ స్టడీ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్నదని ఇక్కడ విద్యను అభ్యసించిన వారు తమ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వీసి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో అంబేద్కర్ యూనివర్సిటీ ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. దీని ద్వారా అంబేద్కర్ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ కోర్సులు నేర్చుకోవచ్చు అన్నారు. నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్థికంగా స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సమీపంలోని స్టడీ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం



**నూతనకల్..మార్చి 06 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్లసింగారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని వ్యాప్తి చెంది అవి కుట్టడం వలన మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతాయని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకుని కాచి వడబోసిన నీరును త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్ పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక పై అవగాహన

నాంపల్లి,మార్చి,06(ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు కోరుకున్న అభివృద్ధిని చేపట్టాలని తెలిపారు. మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ రామకృష్ణ శర్మ, ఎంపీఓ సిహెచ్ మధు, తహసీల్దార్ ,విద్యుత్తు ఏఈ శివప్రసాద్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు




# వేసవి ప్రారంభంలోనే ఎండుతున్న వరి పంటలు

## కరెంటు కోతలతో కొన్నిచోట్ల... భూగర్భ జలాలు తగ్గుదలతో మరికొన్ని ఎండుతున్న పంటలు

## అధిక వర్షాలతో ఎక్కువ పంటలు వేసిన రైతులు

## మండలంలో 6 సబ్ స్టేషన్లు 1000కి పైన ట్రాన్స్ఫార్మర్లు పనిచేస్తున్నాయి: ఏడి పద్మ

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 06, (ప్రజాజ్యోతి) : వేసవి ప్రారంభంలోనే కరెంటు కోతలతో వరి పంటలు ఎండిపోతున్న పరిస్థితులు దాపురించాయి. అధిక వర్షాలు కురియడం వల్ల రైతన్నలు ఉత్సాహంగా వరి నాట్లను వేశారు. కానీ రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్తు సరఫరా జరగడం లేదని దీనివల్లనే తమ వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో అధిక శాతం పంటలు కరెంటు కోతలతో ఎండిపోతున్నట్లుగా రైతులు వాపోతున్నారు. గురువారం కొర్రతండా కు చెందిన గిరిజన రైతులు సబ్స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. పూర్తిస్థాయిలో కరెంటు సప్లై జరగడం లేదని కోతలు ఎక్కువ కావడం



వల్లనే పంటలు ఎండిపోతున్నట్లుగా రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తున్న విద్యుత్తును ఏకధాటిగా సరఫరా జరగడం లేదని మధ్యమధ్య కోతలు పెట్టడం వల్ల పంటలకు పూర్తిగా నీరు సరఫరా జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే నెలాఖరు వరకు పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. పంటలు వేసి రెండు నెలలు కావస్తున్న సమయంలో పొట్ట దశలోనే వరి పంటలు ఎండిపోతున్నాయని వివరిస్తున్నారు. మరో నెల రోజుల పాటు కోతలు లేకుండా విద్యుత్తును సరఫరా చేస్తే ఎక్కువ శాతం పంటలు పండించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సంవత్సరం అధిక శాతం వర్షాలు తిరగడంతో రైతన్నలు ఆశతో తమకు ఉన్న భూములలో వరి పంటలు అధిక శాతం నాట్లు వేశారు. ఎండిపోయిన బోరు బావులలో సైతం నీరు రావడంతో రైతన్నలు ఆశగా పంటలను వేశారు. మరికొందరు నూతనంగా బోర్లు వేసి పొలాలను తయారుచేసి పంటలు నాట్లు వేశారు. ఈ సంవత్సరం మండల వ్యాప్తంగా 15 వేల ఎకరాలకు పైగా వరి పంటలు, మరో 25 ఎకరాలలో మొక్కజొన్న, నువ్వులు జొన్న వంటి పంటలను మరో 100 ఎకరాలలో వేసినట్లు మండల వ్యవసాయ అధికారిని పూజ వివరించారు. కానీ విద్యుత్ కోతలతో కొన్నిచోట్ల



భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో మరికొన్ని చోట్ల వరి పంటలు ఎండిపోతున్నట్లుగా రైతన్నలు వివరిస్తున్నారు.

**వ్యవసాయానికి 14 గంటలు సరఫరా చేస్తున్నాం; ఏడి పద్మ**



వ్యవసాయానికి ప్రభుత్వం రోజుకు 14 గంటల చొప్పున విద్యుత్తును సరఫరా చేస్తున్నట్లు చౌటుప్పల్ విద్యుత్ ఏడి ఎం పద్మ వివరించారు. శుక్రవారం మండల విద్యుత్ ఏఈ దివ్యతో కలిసి మండలంలోని లచ్చమ్మ గూడెం సబ్స్టేషన్ పరిధిలో పర్యటించారు. పలువురు రైతులతో మాట్లాడారు. సబ్ స్టేషన్ నుంచి సరఫరా అవుతున్న వివరాలను సేకరించారు. ప్రతిరోజు తెల్లవారుజామున రెండు



గంటల 15 నిమిషాలకు రైతులకు విద్యుత్ సరఫరా ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. మండలంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లు ఆరు ఉన్నాయని, 1000 కి పైన ట్రాన్స్ఫార్మర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. మండల పరిధిలో 6200 వరకు మోటర్లు ఉన్నట్లు తెలిపారు. మర్రిగూడ సబ్ స్టేషన్ నుంచి వచ్చే విద్యుత్తులో కొంత లో వోల్టేజీ సమస్య రెండు గంటలపాటు ఉండడం వలన విద్యుత్తు మోటార్లు పడిపోతున్నాయని తెలిపారు. అంతేకానీ ఎక్కడ ట్రాన్స్కో నుంచి విద్యుత్తు కోతలు లేవని వివరించారు. విద్యుత్తు డిమాండును దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మండలంలో 57 కొత్త విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైతే రైతులకు మరో రెండు గంటలు అదనంగా విద్యుత్తును సరఫరా చేస్తామని ఏడి పద్మ వివరించారు. వరి పంటలు ఎండిపోకుండా చూస్తామని తెలిపారు.

# చౌటుప్పల్ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం: చైర్‌పర్సన్ పావని

**- 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం**

**- పరిశుభ్రతపై కౌన్సిలర్ల, సిబ్బందితో ప్రతిజ్ఞ**

చౌటుప్పల్, మార్చి 6 ( ప్రజా జ్యోతి ): చౌటుప్పల్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని అన్నారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను శుక్రవారం చౌటుప్పల్ పురపాలక సంఘంలో ఆమె





ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో పట్టణ పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం 5వ వార్డు బ్రహ్మంగారి గుడి సమీపంలోని రహదారులను శుభ్రపరచి చెత్త కుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నల్గొండ లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నల్లగొండ మార్చి 6 (ప్రజా జ్యోతి )

నల్గొండ పట్టణంలోని ఎన్‌జీ కాలేజీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని జనసేన పార్టీకి సభ్యత్వం పొందారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నల్గొండలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడం, పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి జన సేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మల్లేష్ కాంపల్లి వెంకట్. రాంబాబు కుమారస్వామి. జి సురేష్ కుమార్ గౌడ్. జానీ వీర మహిళ రేఖ, జనసైనికులు, పాల్గొన్నారు.

# ఎంజి యూనివర్సిటీలో పిహెచ్డి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయాలి

**- ఆర్ఎస్వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్**



నార్కట్ పల్లి, మార్చి 6 ( ప్రజా జ్యోతి ): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పీహెచ్డీ ప్రవేశాల నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోర్టు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అంజిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా పీహెచ్డీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం వల్ల అనేకమంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పరిశోధనాభిలాషులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా నీట్, సెట్, జె ఆర్ ఎఫ్ అర్హతలు సాధించిన విద్యార్థులు పిహెచ్డి ప్రవేశాల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అర్హతలు సాధించినప్పటికీ యూనివర్సిటీ నోటిఫికేషన్ లేకపోవడంతో వారు తమ పరిశోధన ప్రయాణాన్ని ప్రారంభించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలు ఇప్పటికే పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్లు చేపడుతున్నాయని, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ కూడా విద్యాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంతవరకు పిహెచ్డి ప్రదేశాలను నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు ఆలస్యం కాకుండా ఉండేలా యూనివర్సిటీ యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ యూనివర్సిటీ నాయకులు సిద్ధు, అరుణ్,శంకర్, పాల్గొన్నారు.

# ఎంజీయూలో పీహెచ్‌డీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రిజిస్ట్రార్‌కు వినతి

నల్లగొండ మార్చి 6 (ప్రజా జ్యోతి )

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అంజి రెడ్డి కి వినతిపత్రాన్ని ఎంజీ యూనివర్సిటీ బీఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం వల్ల అనేక మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధనాభిలాషులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా నెట్, సెట్, జె ఆర్ ఎఫ్ అర్హతలు సాధించిన విద్యార్థులు పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అర్హతలు సాధించినప్పటికీ యూనివర్సిటీ నోటిఫికేషన్ లేకపోవడంతో వారు తమ పరిశోధన ప్రయాణాన్ని ప్రారంభించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలు ఇప్పటికే పీహెచ్‌డీ నోటిఫికేషన్లు విడుదల చేసి అడ్మిషన్లు చేపడుతున్నాయని, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరలో పీహెచ్‌డీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. విద్యార్థుల ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు ఆలస్యం కాకుండా ఉండేలా యూనివర్సిటీ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయకులు సిద్ధు, అరుణ్, శంకర్ తదితరులు ఉన్నారు.



# చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి)

:శ్రీ చిన్నారి హాస్పిటల్ కు వచ్చే పిల్లలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 44వ వార్డు విద్యానగర్ లో శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు హైదరాబాద్ విజయవాడ వంటి నగరాలకు వెళ్లకుండా సూర్యాపేట లో శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రైవేట్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.అప్పుడే పుట్టిన పిల్లలకు ఎన్ఐసీయూ(నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) చికిత్స తో పాటు,నెలల తర్వాత పిల్లలకు పిఐసియు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్)లో అత్యాధునిక చికిత్సలను అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్,మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు,కొండపల్లి దిలిప్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్,నారాయణ ప్రవీణ్ రెడ్డి,నాగెల్లి అరుణ్,44 వ వార్డు ప్రముఖులు బంధు వీరయ్య,బంధు శ్రీధర్,రాజా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి.. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్

## రేనోవా సెంచరీ హాస్పిటల్, ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు

## మహిళలు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలి

## స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు

నల్లగొండ టౌన్ మార్చి 6 (ప్రజా జ్యోతి)







అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న నల్లగొండలోని ఐఎంఏ హాల్లో ఉచితంగా నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్యాంపుకు సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ వారి రేనోవా సెంచరీ హాస్పిటల్, ఐఎంఏ నీలగిరి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. నల్లగొండ తోపాటు చుట్టుపట్టు గ్రామాల మహిళలు ఈ క్యాంపులో పాల్గొని ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నేటి సమాజంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా అన్ని బాధ్యతలు నిర్వర్తిస్తూ ముందుకెళ్తున్నారని వారి ఆరోగ్యాలను పరిరక్షించేందుకు ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ క్యాంపులో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మమ్మో గ్రామ్, థర్మోగ్రామ్ గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ చేయబడునని తెలిపారు. ఈ సమావేశంలో రేనోవా సెంచరీ హాస్పిటల్ ప్రఖ్యాత వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రపుల్ కుమార్, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ కె విజయ్ కుమార్ ట్రెజరర్ డాక్టర్ గాజుల ప్రవీణ్, డాక్టర్ అనిత రాణి తదితరులు ఉన్నారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

## ఆల్ ఇండియా చైర్మన్ రాజ్ పాల్ గౌతమ్ ణి కలిసిన

## ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు శంకర్ మాదిగ



భువనగిరి,మార్చ్ 6 (ప్రజాజ్యోతి)గాంధీభవన్ లో టీపీసీసీ,ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్,కవ్వంపల్లి సత్య నారాయణ,అధ్యక్షతన టిపిసిసి,ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేషం నిర్వహించడం జరిగింది.
ఇట్టి సమావేశం లో ఏఐసిసి ఎస్సి విభాగం జాతీయ అధ్యక్షులు,రాజేంద్రపాల్ గౌతమ్ ముఖ్య,అతిథిగా పాల్గొన్నారు.వారిని కలిసి భువనగిరి పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపి స్థితి గతులను ప్రస్తావించిన, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు శంకర్ మాదిగ ఈ సందర్బంగా రాజేంద్ర పాల్ గౌతమ్, మాట్లాడుతూ,మనమంతా ఐకమత్యంగా ఉంటూ అంబేద్కర్ ఇచ్చిన టువంటి,ఓటు హక్కుతో రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని సూచించారు.అలాగే దళితులంతా,ఏ పార్టీ వైపు ఉంటే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో మాదిగలంతా ఏక తాటి పైకి వచ్చి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ని అధికారం లో తీసుకొ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి గణేష్ కు తెలంగాణ సారస్వత పరిషత్ ధర్మనిధి సాహితి పురస్కారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి

):తెలంగాణ సారస్వత పరిషత్ ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రముఖులకు ప్రధానం చేసే ధర్మనిధి సాహితీ పురస్కారం సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాంస్కృతిక కార్యకర్త పెద్దిరెడ్డి గణేష్ కు ప్రకటించారు.తెలంగాణ సాంస్కృతిక వైభవానికి పాటుపడిన ప్రముఖుల పేరు మీద ఇచ్చే ఈ ధర్మనిధి పురస్కారం బూర్గుల రంగనాథరావు పేరున పెద్దిరెడ్డి గణేష్ కు ఇస్తున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఉగాది పురస్కారాల్లో భాగంగా ఈ పురస్కార ప్రధానం ఈనెల 17న హైదరాబాద్ లో రాష్ట్ర ప్రముఖుల సమక్షంలో అందజేయనున్నట్లు వారు తెలిపారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

## 99 రోజుల కార్య చరణ ప్రణాళిక

## 6-3-2026 నుండి 12 -3- 2026 వరకు

## పట్టణంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

## మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

నాగార్జునసాగర్ మార్చి 6 ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి




ప్రణాళిక కార్యక్రమం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ప్రారంభమైంది,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 6-3-2026 నుండి12 -3-2026 వరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు, మున్సిపల్ సిబ్బంది,ప్రజా



ప్రతినిధులు తో స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామని తెలిపారు.అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు.ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ,పాలకవర్గం సభ్యులు,ఆర్పీలు, సిఆర్పిలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ఉపయోగించండి

### రైతు శిక్షణ లో సాస్త్రవేత్త శ్రీలత



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 06, (ప్రజాజ్యోతి) : రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ఉపయోగించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలత సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆత్మ సౌజన్యంతో రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పరిజ్ఞానంతో పాటు సమీకృత వ్యవసాయ రంగంపై పట్టు సాధించాలన్నారు. సేంద్రియ వ్యవసాయం, నాచురల్ ఫార్మింగ్, నానో యూరియా, ఆయిల్ ఫామ్, వరిలో మంచి విత్తనాల వంటి వాటి గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి పూజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై రైతులు దృష్టి సారించాల న్నారు. వివిధ రకాల పంటల సాగు పై అవగాహన పెంచు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు సైదు లు, శివ, స్వప్నిక, శశిబిందు, అనురాధ, సిఆర్పిలు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా వైష్ణవి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి):**

విద్యతో పాటు చిన్నారులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వైష్ణవి స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇష్టపడే రంగాలను ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ యాద కిరణ్, ప్రిన్సిపాల్ స్వప్న, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నామ అరుణ, రాపర్తి శ్రీనివాస్, వివిధ స్కూల్స్ కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, హరి, శ్రీనివాస్, సతీష్, వనీల్, నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, పోలగాని బాలు గౌడ్, లక్షాది, రాచకొండ శ్రీనివాస్, రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి):99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. శుక్రవారం





బాలెంల గ్రామపంచాయతీ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నూతనంగా గెలిచిన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలలో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యంపై వచ్చిన దరఖాస్తులు పది రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాలెంల గ్రామంలో ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు, స్టోర్ రూమ్, వంటశాల, కంప్యూటర్ రూమ్ ల్యాబ్ పరిశీలించారు, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్ లైన్ లో ఎలా చేస్తారని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కులు తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల భోజన వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, ఆర్డిఓ వేణు మాధవరావు, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ లింగారెడ్డి, ప్రసాద్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా "శ్రీ చెన్నకేశవ స్వామి తిరుకళ్యాణం"

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 06 (ప్రజాజ్యోతి)**

మున్సిపాల్టీ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దశమ (10వ) వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమస్త గ్రామ ప్రజల సమక్షంలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రాబోదిక, ఆరగింపు, గరుడాధివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగ గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు మూలమంత్ర నిత్య హోమం, లఘు పూర్ణాహుతి, బలిహరణం, మంగళశాసనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగ గోష్టి భక్తి వాతావరణంలో సాగాయి. సాయంత్రం 5 గంటలకు నిత్య హోమం, లఘు పూర్ణాహుతి, బలిహరణం అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తిరుకల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఎల్లస్వామి, మాజీ కౌన్సిలర్ ధారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, ధారెడ్డి మల్లారెడ్డి, శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుక్కలి జగన్ ముదిరాజ్, ధర్మకర్తలు కట్కూరి ఓంకార్, పోతాగళ్ల తరుణ్, కొండమడుగు నరేందర్, జక్కలి మల్లేష్, కుతాడి ప్రభాకర్, కొండమడుగు బాలకృష్ణ, బద్దం రఘురామ్, బానోతు వంశీ, గోదాసు అలివేలు శ్రీను, గొలనుకొండ పుష్ప రాజు తదితరులు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ గా జావీద్ ప్రమాణ స్వీకారం



మిర్యాలగూడ, మార్చి 06, (ప్రజాజ్యోతి):

మిర్యాలగూడమున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన 29వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ జావీద్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనివార్య కారణాలతో ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారోత్సవానికి సావిత్రి హాజరు కాకపోవడంతో, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక సమావేశం చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలోని జావిద్ కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంవిజయవంతం చేసేందుకు అధికారులు, కౌన్సిలర్లు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్,వివిధ వార్డుల కౌన్సిలర్లు తోపాటు డిఈ వెంకన్న, ఆర్ ఐ ఓ జ్ఞానేశ్వరి, శానిటరీ ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

# మోత్కూరులో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

మోత్కూర్ మార్చి 6 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటే వాటిని సులభంగా నివారించవచ్చని మోత్కూర్ అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ భీముడు అన్నారు. శుక్రవారం మోత్కూర్‌లోని స్థానిక పాఠశాలలో '99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, అవి



సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఇంట్లో, పాఠశాలలో మరియు ఇతర ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే అగ్ని ప్రమాదాల సమయంలో భయపడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది నరేష్, రవీందర్ నాయక్, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రజాజ్యోతి)

:99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ అయిన పరిశుభ్రత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ నుండి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి



నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గల పెండింగ్ ఫైళ్లను, పారిశుద్ధ్య పనులను త్వరితగతిన పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీవుల్లా, జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశం.. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నేడు (7.3.2026 శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సన్నాహక సమావేశం ఏర్పాట్ల పై శుక్రవారం ఆయన రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జీ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సమావేశం నిర్వహించే ఉదయాదిత్య భవన్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం నిర్వహించే ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తోపాటు, ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పార్లమెంటు సభ్యులు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 5దశల్లో, వివిధ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న గ్రామ/ వార్డు స్థాయిలో, ఏప్రిల్ 16న మండల /మున్సిపల్ స్థాయిలో, మే 2 న అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో, మే 22 న జిల్లా స్థాయిలో, జూన్ 2 న రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 ప్రధాన అంశాల వారిగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,

మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్లను పరిష్కరించడం జరుగుతుందని, ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ అవగాహన, ఏప్రిల్ 13 నుండి 18 వరకు "సురక్షితంగా చేరుకోండి" పేరున రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఏప్రిల్ 20 నుండి



26 వరకు సంక్షేమం కింద వివిధ పథకాల కింద లబ్ధిదారుల ముఖాముఖి, లబ్ధి పొందిన లబ్ధిదారుల సమాచారం,పథకాలన్నీ లబ్ధిదారులకు అందేలా చూడడం ఉంటాయన్నారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత ,సంరక్షణ మరియు నోటు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని ,మే 4 నుండి 10 వరకు వ్యవసాయం కింద రైతుల కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. మే 11 నుండి 16 వరకు విద్య కార్యక్రమాలపై అవగాహన, మే 18 నుండి 23 వరకు యువత, క్రీడల అంశాలపై కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మే 25 నుండి 30 వరకు మహిళల సంక్షేమంపై కార్యక్రమాల నిర్వహణ, అవగాహన కల్పిస్తారని తెలిపారు. జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ కార్యక్రమాల కార్యక్రమాలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ సన్నాహక సమావేశానికి అన్ని జిల్లాల అధికారులందరూ అధికారులందరూ ఉదయం 11 గంటలకే హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



# చండూరు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన యం.డి. నిరంజన్ అలీ



చండూరు మార్చి 6 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలోని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు శుక్రవారం విద్యుత్ రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ ఎండి నిరంజన్ అలీ ఆధ్వర్యంలో చండూరు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే అని సమస్త మానవాళికి మార్గ నిర్దేశకంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు ముజాహిద్, కమ్రుద్దీన్,జిన్నా, ఖలీల్,కరెంటు షరీఫ్ పాష,జావేద్,బాబా,హైమద్, గౌస్,ఉమర్,జన్ను,షజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# 5 గురు పేకాటరాయుళ్ల అరెస్ట్

మిర్యాలగూడ, మార్చి 06,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కంచనపల్లి లక్ష్మి ఇంట్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం లక్ష్మీ ఇంట్లో తనిఖీ చేయగా ఎండి ఇస్మాయిల్ అలియాస్ చోటు, మందడి శ్రీధర్ రెడ్డి, తాడూరి నాగేంద్ర, మేడారం అంజయ్య, కోలా నాగేందర్ లు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద 6,300 నగదు, నాలుగు సెల్ ఫోన్లు, పేక ముక్కలు సీజ్ చేసి, సంఘటనపై కేసు నమోదు చేసి తర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

## ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ

హైదరాబాద్,

హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్స్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్స్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్లరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజకవర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి .. ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల మార్చి 6 ప్రజా జ్యోతి



పదవ తరగతి పరీక్షలు సమర్పిస్తున్న సందర్భంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మోటివేషన్ కల్పించడం కోసం జిల్లా ఎస్పీ నర్సింహ గారి ఆదేశాల మేరకు ఈరోజు మునగాల పోలీసులు మండల పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థినిలకు లక్ష్యాలు సాధించడం అంశంపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలని లక్ష్యం కోసం నిరంతర కృషి సాధన చేయాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న మన విద్యార్థులు ఆందోళన చెందకుండా ఒత్తిడికి గురవ్వకుండా మనసుపెట్టి చదవాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. సందిగ్ధమున్న పాఠ్యాంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కోరారు. శ్రద్ధతో ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని సూచించారు. పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి విద్యనుభ్యసిస్తున్న పాఠశాలకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాధ్యతగా పనిచేసి మిర్యాలగూడను అభివృద్ధి చేద్దాం..!

## భవిష్యత్ తరాల బాగు కోసం కఠిన నిర్ణయాలు తప్పవు

## అభివృద్ధి సాధిస్తే మిర్యాలగూడ కార్పొరేషన్ గా మారే అవకాశం

## మొట్టమొదటి అత్యవసర సమావేశంలో - ఎమ్మెల్యే

మిర్యాలగూడ, మార్చి 06,( ప్రజాజ్యోతి ):



ప్రజా సేవే లక్ష్యంగా బాధ్యతాయుతంగా పనిచేసే మిర్యాలగూడ ను అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా కలిసి రావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు . శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో మొట్టమొదటి అత్యవసర సమావేశం చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై మాట్లాడారు. ముందుగా 29వ వార్డు కౌన్సిలర్ శారీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 48 వార్డులలో నెలకొన్న సమస్యలపై కౌన్సిలర్లు ఒక్కొక్కరిగా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ, లైట్లు, తాగునీరు, కోతులు కుక్కల బెడదపై ప్రస్తావించారు. 15వ వార్డులో వార్డు ఆఫీసర్ దేవేందర్ రెడ్డి ఇష్టా రీతిలో మాట్లాడుతున్నా రని కౌన్సిలర్ శ్రీజ తెలిపారు. కొన్ని వార్డులలో ఆకతాయిల బెడద ఎక్కువ ఉందని అరికట్టే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల అస్తవ్యస్త నిర్వహణపై చర్చించకుండా, పట్టణ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను గుర్తించి పరిష్కరించాలని కోరారు. పెరిగిన పట్టణానికి అనుగుణంగా కార్మికులు, సౌకర్యాలు పెరగాలంటే ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని కోరారు. వార్డు సభ్యుల సౌలభ్యం కోసం 48 మంది వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యేలతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేస్తామని, ఐ అవార్డులోని సమస్యలను కౌన్సిలర్లు గ్రూపులో కమిషనర్ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చేపట్టిన పనులను ఎప్పటికప్పుడు కమిషనర్ అప్డేట్ చేస్తాడని తెలిపారు. వేసవి సమీపిస్తున్నందున ముఖ్యంగా తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. చిరకాలంగా సమస్యాత్మకంగా ఉన్న ఎన్టీఆర్ కాంప్లెక్స్ టెండర్లను ప్రక్షాళన చేసి, తిరిగి ఓపెన్ టెండర్లను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు టాకా రోడ్డు కోదాడ- జడ్చర్ల రహదారి నుండి అద్దంకి నార్కెట్పల్లి హైవే నందిపాడు చౌరస్తా వరకు వెడల్పు కార్యక్రమం, డాక్టర్స్ కాలనీలోని బస్టాండ్ ఎదురుగా మెడికల్ షాప్ ల రహదారిని పాత సబ్ రిజిస్టార్ కార్యాలయం వరకు వెడల్పు చేసే కార్యక్రమం, కళాభారతి పెండింగ్ విద్యుత్ బకాయిలు చెల్లించి అందుబాటులోకి తీసుకురావటం వంటి కార్యక్రమాలపై భవిష్యత్తు తరాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అందరూ సహకరించాలని కోరారు. పేదలు అత్యధికంగా నివసించే ఇందిరమ్మ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గతంలో కౌన్సిల్ సమావేశానికి మీడియా వారు హాజరు కాకుండా కొత్త నిబంధనలు తీసుకువచ్చారని కానీ ప్రస్తుతం దానిని రద్దు చేసి అక్రిడేషన్ కార్డు ఉన్న విలేకరులను కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యేలా బిల్లు ఆమోదించ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. డంపింగ్ యార్డును అవంతిపురం శివారు అటవీ ప్రాంతానికి సమీపంలో నూతన మిషనరీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చెత్త రీసైకిల్ చేసేలా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వార్డు సభ్యులను, చైర్ పర్సన్ పై చైర్ పర్సన్ లను ఘనంగా సన్మానించారు. నూతన కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను మున్సిపల్ కమిషనర్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ వెంకన్న, ఆర్ ఐ ఓ టి జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, బాలు నాయక్, కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక సాగరమాత మహోత్సవాలు

**నేటి నుంచి మూడురోజుల మహోత్సవాలు**

**తెలుగు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు**

**కులమతాలకు అతీతంగా సాగరమాత దీవెనలు పొందాలి**


**సాగరమాత పుణ్యక్షేత్ర గురుశ్రీ పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్**

**నాగార్జునసాగర్ మార్చ్ 6 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర దక్షిణ విజయపురి లోని సాగరమాత (మేరీమాత) ఆలయం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈఆలయం కు క్రైస్తవులతో పాటుగా ఇతరు లను సైతం ఇక్కడి రావడం విశే షం. ప్రతీ ఏడాది మార్చి 7.8 వ తేదీలలో ఇక్కడ సాగరమాత మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ మహోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుం డి భక్తులు వారిగా వచ్చి ఇక్కడ జరిగే ప్రత్యేక పూజల లో పాల్గొంటారు.ఏ క్రైస్తవ దేవాలయలో లేని విధం గా సాగరమాత ఆల యంలో కొబ్బరికాయలు కొట్ట డం,మొక్కుబదులుగా తలనీలాలు సమర్పించే పూజా విధానం









ఇక్కడ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది దేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు అనుగునంగా మేరీ మాత పేర్లతో పిలు తమిళనాడులో వేలంగిని మాతగాను, నాగార్జునసాగర్ వద్ద ఉన్న సాగర మాత గా భక్తులు ఆరాదిస్తున్నారు.ప్రశాంతమైన కృష్ణానది తీరాన విజయపురి సౌత్లో 1977వ సంవ త్సరంలో సాగరమాత పుణ్యక్షేత్రం వెలసింది.ఇప్పటి నుండి ఇప్పటి వరకు భక్తులు భారీగా వచ్చి తమమ క్కుబడులను చెల్లించుకుంటు తమ కోరిన కోరికలు తీర్చే దైవంగా ఆ ది స్తున్నారు.ప్రతీ ఆదివారం భక్తు లు పెద్ద సంఖ్యలో వచ్చి మేరీమాత ను దర్శించుకుంటారు. సాగరమాత ఆలయం లో ప్రవేశించిన భక్తులకు ఒక్క గొప్ప ఆధ్యాత్మిక ప్ర శాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం.ఫిబ్రవరి 28 న సాగరమ్మరీత ప తాకాని ష్కరణతో పండుగ కార్య క్రమములు ప్రారంభమౌతాయి. మార్చ్7,8,9వ తేదీల లో జరిగే ప్రార్ధనలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు,చివరి రోజు కార్యక్రమంలో గుంటూరు పీఠాధిపతులు భాగ్యయ్య పాల్గొననున్నారు,ముమ్మరంగా తిరునాళ్ళ ఏర్పాట్లు,మూడు రోజుల పాటు జరిగే సాగరమాత ఉత్సవాలకు రెండు తెలుగు.రాష్ట్రాల నుండి సచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను క ల్పించేందుకు పనులు ముమ్మరంగా జర్గుతున్నాయని సాగరమాత విచారణ గురువులు పాలిశెట్టి జోషప్ బాల సాగర్ తెలిపారు.ఈమహోత్సవాలకు వచ్చే భక్తు లకు త్రాగునీరు,వైద్య సదుపాయాలు, ఆలయ ప్రాగ ణ్యంలో భక్తులకోసం ప్రత్యేక మైన టెంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గుంటూరు నుండి మాచర్ల నుండి సాగరమాత దేవాలయం వరరకు ప్రత్యేక బస్సుసౌకర్యం కల్పింస్తున్నట్లు తెలిపారు. సాగరమాత ఆలయం మొత్తం వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాలు చేస్తున్నారు.

# ఎర్రబెల్లి జాతరకు వేళాయే..





## -మార్చి07-10 వరకు నాలుగు రోజులపాటు ఉత్సవాలు

## -9వ తేదీ తెల్లవారుజామున స్వామి వారి కళ్యాణం



**నిడమనూరు,మార్చి 06(ప్రజాజ్యోతి):**

మండలంలోని ఎర్రబెల్లిలో యాదవుల ఆరాధ్యదైవం శ్రీ లింగమంతుల స్వామి జాతర మార్చి 7 నుంచి నాలుగు రోజులపాటు సాగనుంది. 9న తెల్లవారు జామున మాణిక్యమ్మ, లింగమంతులస్వామి కల్యాణం జరుగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దురాజ్పల్లి (పెద్దగట్టు) జాతర ఒక ఏడాది, మరుసటి ఏడాది ఎర్రబెల్లి లింగమంతులస్వామి జాతర నిర్వహిస్తారు. ఎర్రబెల్లి



జాతరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా, గుంటూరు, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి కూడా యాదవులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.యాటపోతులు బలిచ్చి మొక్కలు చెల్లించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి విందు భోజనాలు చేస్తారు.

### జాతరలో పూజా కార్యక్రమాలు ఇలా..

జాతరలో భాగంగా 7వ తేదీన లింగమంతులస్వామి మందగంపలతో గుట్టపైన ఆలయ ప్రదక్షిణ, 8న తల్లిగంప, 9వ తేదీన తెల్లవారుజామున లింగ మంతుల స్వామి కల్యాణం, తెల్లవారాక నైవేథ్యాలు, యలమంచమ్మకు బోనాల సమర్పణ, 10న మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశం కార్యక్రమా లు నిర్వహిస్తారు. మాద్గులపల్లి మండలం గోపాలపురం నుంచి ఇప్పటికే దేవరపెట్ట వచ్చింది. జాతరకు ఎర్రబెల్లి పంచాయతీ నూతన పాలకవర్గం, ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. పోలీలు భద్రత ఏర్పాటు చేయనున్నారు. జాతర సందర్భంగా నల్లగొండ, మిర్యాలగూడ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు.

